## నవోదయ ప్రవేశానికి వేళాయే..

బిజినేపల్లి, జూలై 20 : బిజినేపల్లి మండలంలోని వట్టెం జవహర్ నవోదయ విద్యాలయంలో 2024-25 విద్యా సంవత్సరానికి గానూ ఆరవ తరగతిలో ప్రవేశానికి అర్హత పరీక్షకు హాజరయ్యేందుకు విద్యార్థుల నుంచి దరఖాస్తులు ఆహ్వానిస్తున్నట్లు ప్రిన్సిపాల్ భాస్కర్‌కుమార్ శనివారం ప్రకటనలో తెలిపారు. ఉమ్మడి మహబూబ్‌నగర్ జిల్లాలోనే చదువుతూ ఉండి, విద్యార్థుల తల్లిదండ్రుల నివాసం ఉమ్మడి జిల్లాలోనిదై ఉండాలని సూచించారు. ఆసక్తిగల విద్యార్థులు ఇంటర్నెట్ ద్వారా దరఖాస్తు చేసుకోవాలని సూచించారు. విద్యార్థులు చదువుతున్న పాఠశాల ప్రధానోపాధ్యాయుడి సంతకంతో కూడిన ధృవపత్రం, ఫొటోతో దరఖాస్తును ఆన్‌లైన్ ద్వారా సమర్పించాలన్నారు. 2024 సెప్టెంబర్ 16వ తేదీన చివరి తేదీ అని, ఉమ్మడి జిల్లాలోని తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు, త్వరపడి తమతమ పిల్లలను ప్రోత్సహించి అధిక సంఖ్యలో దరఖాస్తు చేసుకునేలా చూడాలని విజ్ఞప్తి చేశారు. ప్రవేశ పరీక్ష 2025 జనవరి 18వ తేదీన నిర్వహిస్తామన్నారు. పూర్తి వివరాలకు www.navodaya.gov.in వెబ్‌సైట్‌ను సంప్రదించాలని సూచించారు.

**మెరిట్‌కే ప్రాధాన్యం**

నవోదయలో ప్రవేశానికి ప్రతిభ గల విద్యార్థుల మెరిట్ తుది ప్రామాణికమని ప్రిన్సిపాల్ అన్నారు. కొన్ని ప్రాంతాల్లో కొంత మంది అభ్యర్థులను, వారి తల్లిదండ్రులను మభ్యపెట్టి డబ్బు ఇస్తే సీట్లు ఇప్పిస్తామని ప్రచారం చేసుకుంటున్నారని, ఇది పూర్తి అవాస్తవమన్నారు.

ఎట్టి పరిస్థితుల్లోనూ నవోదయలో ప్రవేశాలు డబ్బు లేదా సిఫారసులతో సాధ్యం కాదని, పూర్తిగా అభ్యర్థి సామర్థ్యాన్ని బట్టి సీబీఎస్ఈ ద్వారా ఎంపిక చేయబడుతాయన్నారు. ఎవరైనా ఇలా మభ్యపెట్టి, మోసం చేస్తే వారి వివరాలతో ఫిర్యాదు చేయవచ్చన్నారు.

## అభివృద్ధి పనులకు అనుమతులివ్వండి



కలెక్టర్‌కు వినతిపత్రం అందజేస్తున్న ఎమ్మెల్యే వాకిటి శ్రీహరి

- **కలెక్టర్‌ను కలిసిన ఎమ్మెల్యే శ్రీహరి**

మక్తల్, జూలై 20: మక్తల్ పట్టణంలో వివిధ అభివృద్ధి పనులకు అవసరమైన స్థలాలకు అనుమతులు మంజూరు చేయాలని మక్తల్ ఎమ్మెల్యే వాకిటి శ్రీహరి కలెక్టర్‌ను కోరారు. ఈ మేరకు శనివారం నారాయణపేటలో కలెక్టర్ సిక్తాపట్నాయక్‌ను కలిసి వినతిపత్రం అందజేశారు.

**నూతన జడ్జికి సన్మానం**

జిల్లాకేంద్రంలోని కోర్టు సముదాయంలో మక్తల్ నూతనజడ్జి శ్రీదేవిని ఎమ్మెల్యే మర్యాద పూర్వకంగా కలిశారు. పుష్పగుచ్ఛం అందించి శాలువాతో సత్కరించారు. కోర్టు ఏర్పాటు పనులు త్వరగా అయ్యేలా చూడాలని కోరామన్నారు.

**Before the Hon'ble Arbitrator / Dy. Registrar of Chits at Mahabubnagar**
**ARB. Claim No.97 of 2024**
**Between**
SHRIRAM RAGHAVENDRA CHITS,
BR. Mahabubnagar ... **Disputant**
And
M. Ravinder Reddy and others ... **Opponents**
To
**NOTICE**
1) M. Ravinder Reddy S/o M. Venkat Reddy, aged 42 years, Occ: Teacher, Primary School, Munnurwada at Kosgi (M.R.C. Kosgi Mdl) Narayanpet Dist. R/o H.No.2-20, Teachers, Colony, Kosgi Vg. & Mdl, Narayanpet Dist.
2) T. Ravindar Reddy S/o T. Venkat Reddy, aged 52 years, Occ: Teacher, ZP High School, Baharpet of Kosgi Vg & Mdl, Narayanpet Dist. R/o H.No.20-45, Back side of Bus stand, Kosgi Vg. & Mdl, Narayanpet Dist.
3) K. Narsimhulu S/o K. Anjilaiah, aged 45 years, Occ: Teacher, Govt. Primary School, Hakeempet, Vg., & Mdl, R/o H.No.17-120, Gollabhavi of Munnurwada, Kosgi Vg. & Mdl, Narayanpet Dist.
4) N. Sai Reddy, S/o Mohan Reddy, aged 46 years, Occ: Decordigater business at Kosgi, R/o H.No.20-76/1, New Gunj, Kosgi Vg. & Mdl, Narayanpet Dist.
5) K. Rajashekar S/o Kamarthi Narsimulu, aged 38 years, Occ: Teacher, Primary School, T/M Lingampet Vg. of Jadcherla Mdl, Mahabubnagar Dist. R/o H.No. 6-22, Sheshadrinagar, Mahabubnagar Dist. (died) . ....**OPPONENTS**
Claim for Recovery of Rs. 24,28,093/-(Twenty four Lakhs twenty eight thousands ninety three only)
Take notice that the above Arbitration case filed by the Disputant to recover the chits dues under A.P. Chit Fund Act. and Rules of 2008 against you and others. You are avoiding the notice, hence we are publishing notice on you to appear before the Arbitrator H.No. 7-5-108/2/A, back side of Telephone Exchange, Venkateshwara Colony, Mahabubnagar on **27-07-2024** at **11-30A.M.** for your appearance, in person or through an Advocate, in case you failed to appear before this Hon'ble Arbitrator the Claim will be decided ex-parte.
**"By the order of the Arbitrator"**
Mahabubnagar
**S. MALLA REDDY Advocate**
**H.No.8-6-212, Padmavathi Colony**
**Mahabubnagar . Cell No.9000002415**

## 27 నుంచి ఓపెన్ డిగ్రీ ప్రాక్టికల్ పరీక్షలు

పాలమూరు, జూలై20: ఉమ్మడి జిల్లాలోని డా.బీఆర్.అంబేద్కర్ సార్వత్రిక విశ్వవిద్యాలయంలో డిగ్రీ 4వ, 6వ సెమిస్టర్ సంవత్సరం విద్యార్థులకు ఈనెల 27 నుంచి ప్రయోగ పరీక్షలు నిర్వహించనున్నట్లు ప్రిన్సిపాల్ పద్మావతి, రీజినల్ కోఆర్డినేటర్ డా.సత్యనారాయణగౌడ్ తెలిపారు.

## సెల్‌ఫోన్‌ను అప్పజెప్పిన ఆటోడ్రైవర్

జడ్చర్ల, జూలై 20: జడ్చర్లలోని ఇంపీరియల్ గార్డెన్ నుంచి జడ్చర్ల ఫ్లైవర్ వరకు ఆటోలో వెళ్లిన మహబూబ్‌నగర్ టంకర గ్రామానికి చెందిన యువకుడు వెంకటేశ్ తన ఫోన్‌ను ఆటోలోనే మరిచివెళ్లిపోయాడు. తర్వాత గమనించిన ఆటోడ్రైవర్ సంజూ, ఈ విషయాన్ని స్థానిక ఆటో యూనియన్ అధ్యక్షుడు హాజికి తెలిపాడు. ఆయన వివరాలు తెలుసుకుని వెంకటేశ్‌కు ఫోన్ అందించాడు. ఈ సందర్భంగా ఆటో డ్రైవర్‌ను యూనియన్ అధ్యక్షుడు, పలువురు అభినందించారు.

**Before the Hon'ble Arbitrator / Dy. Registrar of Chits at Mahabubnagar**
**ARB. Claim No.169 of 2024**
**Between**
SHRIRAM RAGHAVENDRA CHITS
BR. Mahabubnagar ... **Disputant**
And
V. Jyothi and others ... **Opponents**
To
**NOTICE**
1) V. Jyothi W/o V. Kishan Naik, Aged: 34 years, Occ: Prop. Gayatri Matching Centre, Rajenderangar, Mahabubnagar, R/o H.No.1-84, Lakkaipally tanda Village, Maddur Mandal, Narayanpet Dist.,
2) V. Vekateshwar Reddy, S/o Anantha Reddy, Aged : 50 years, Occ: Secondary Grade Teacher, (Employee ID No.1702201), O/o Primary School, Pulponipally Village, Hanwada Mandal, Mahabubnagar Dist., R/o 1-3-75/33/9/5, Rajendranagar, Mahabubnagar town and Dist.
3) L. Veerender Goud S/o Pentaiah Goud, Aged 44 years, Occ: Language Pandit Grade - 2, Employee ID No.1753488, O/o ZPHS Ibrahimbad Village, Hanwada Mandal, Mahabubnagar Dist. R/o H.No. 5-71, Kasireddyguda Village, Burgula, Farooqnagar Mandal, Ranga Reddy Dist.
4) K. Venkataiah S/o K. Balaiah, Aged: 54 years, Occ: Secondary Grade Teacher, Employee ID No.1751538, O/o Primary School, Peerlappaguda tanda, Hanwada Mandal, Mahabubnagar Dist. H.No.4-36, Chinnadarpaly Village, Hanwada Mandal Mahabubnagar Dist.,
5) V. Kishan Naik S/o Valya Naik, Aged: 40 years, Occ: CRP, ZPHS Ibrahimbad, Hanwada Mandal, Mahabubnagar. R/o H.No. R/o H.No.1-84, Lakkaipally tanda Village, Maddur Mandal, Narayanpet Dist. ...**Opponents**
Sub: Claim for Recovery of Rs.3,16,084-00 (Rupees Three lakhs Sixteen thousands eighty four only)
Take notice that the above Arbitration case filed by the Disputant to recover the chits dues under A.P. Chit Fund Act. and Rules of 2008 against you and others. You are avoiding the notice, hence we are publishing notice on you to appear before the Arbitrator H.No. 7-5-108/2/A, back side of Telephone Exchange, Venkateshwara Colony, Mahabubnagar on **27-07-2024** at **11-30A.M.** for your appearance, in person or through an Advocate, in case you failed to appear before this Hon'ble Arbitrator the Claim will be decided ex-parte.
**"By the order of the Arbitrator"**
Mahabubnagar
**S. MALLA REDDY Advocate**
**H.No.8-6-212, Padmavathi Colony**
**Mahabubnagar . Cell No.9000002415**

**Before the Hon'ble Arbitrator / Dy. Registrar of Chits at Mahabubnagar**
**ARB. Claim No.94 of 2021**
**Between**
SHRIRAM CHITS (P) LTD.
BR. Mahabubnagar ... **Disputant**
And
M. Saritha and others ... **Opponents**
To
**NOTICE**
1) Smt. M. Saritha, W/o M. Ravindar Reddy, D/o Chenna Reddy, aged 38 years, Occ: Diary Farm, R/o H.No.2-20, Teachers Colony, Kosgi Vg. & Mdl., Narayanpet Dist.
2) M. Ravindar Reddy S/o Venkat Reddy, aged 42 years, Occ: Teacher, Primary School, Munnurwada at Kosgi (M.R.C. Kosgi Mdl.) Narayanpet Dist. R/o H.No.2-20, Teachers colony, Kosgi, Vg. & Mdl. Narayanpet Dist.
3) B. Dhasharath Ram Reddy, S/o Sura Reddy, aged 45 years, Occ: Teacher, Primary School at Musrifa Vg. Kosgi Mdl. (M.R.C. Kosgi Mdl.) Narayanpet Dist. R/o H.No.6-12, Baharpet of Kosgi Vg. & Mdl. Narayanpet Dist.
4) Sheri Amulya W/o Venkat Reddy, aged 30 years, Occ: Teachers, Primary School, Linganpally Vg., of Bomraspet Mdl., Vikarabad Dist. R/o H.No. 2-15/1, Peddapur Vg. Maddur Mdl, Narayanpet Dist.
5) Prabhakar, S/o Thimmanna, aged 40 years, Occ: Teacher, Zilla Parishad High School, Nandipahad Vg., Maddur Mdl, Narayanpet Dist., R/o H.No. 5-68/1, Near Gajjalamma Temple, Maddur Vg. & Mdl, Narayanpet Dist. ...**Opponents**
Sub: Claim for Recovery of Rs.25,25,500-00 (Rupees Twenty Five lakhs twenty five thousands five hundred olny)
Take notice that the above Arbitration case filed by the Disputant to recover the chits dues under A.P. Chit Fund Act. and Rules of 2008 against you and others. You are avoiding the notice, hence we are publishing notice on you to appear before the Arbitrator H.No. 7-5-108/2/A, back side of Telephone Exchange, Venkateshwara Colony, Mahabubnagar on **27-07-2024** at **11-30A.M.** for your appearance, in person or through an Advocate, in case you failed to appear before this Hon'ble Arbitrator the Claim will be decided ex-parte.
**"By the order of the Arbitrator"**
Mahabubnagar
**S. MALLA REDDY Advocate**
**H.No.8-6-212, Padmavathi Colony**
**Mahabubnagar . Cell No.9000002415**

**నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్**

**TOLET SHOPS**
★ Tolet Shops Near one town Police Station, Beside Apollo Pharmacy, Mahabubnagar. Contact: 9542300569.
NT-MBNR

**OLD AGE HOME**
★ **ఒమేగా హోంకేర్:** వంట, ఇంటిపని, వృద్ధులకు, పేషెంట్లను, చిన్నపిల్లలను 24 గం|| చూసుకొనుటకు మీ ఇంటివద్దకే Sr. కేర్‌టేకర్స్‌ని పంపబడును, హైదరాబాద్. 8977639664, 8977639665.
NT-325766-All

**ప్రకటన**
క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించు కోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో నమస్తే తెలంగాణ పత్రికకు ఏ విధమైన సంబంధం లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్ / డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.

To Book your Classified
4 lines Advt
Rs. 200/- Only (B/W)
Additional Line
50/- Only
For Advertisement Enquiry
Please Contact...
9182777641
9182777654
9182777794

# ఏకధాటిగా ముసురు

- **జిల్లాలో ఎడతెరిపి లేకుండా వర్షం**
- **మహబూబ్‌నగర్ జిల్లాలో 41.0 మి.మీ. వర్షపాతం నమోదు**
- **పలు గ్రామాల్లో కూలిన మట్టి మిద్దెలు**



జడ్చర్ల : మల్లారెడ్డిపల్లి వద్ద తెగిపోయిన బీటీ రోడ్డు

మహబూబ్‌నగర్, జూలై 20: రాష్ట్రాన్ని వాన మళ్లీముసురుకుంది, వారంరోజులపాటు ఎడతెరిపి లేకుండా రికార్డు స్థాయిలో కురిసిన వర్షం. ఐదురోజులు గడిచిందో లేదో మళ్లీ మొదలైంది. శనివారం పొద్దంతా ముసు రు కొనసాగింది. పాలమూరు జిల్లాలో 41.0మి.మీ. వర్షపాతం నమోదైంది. గాజులపేట ఎస్సీకాలనీలో కరిగేటి ఎల్లమ్మ కొడుకు ఇల్లు రాత్రి కురిసిన వర్షానికి పెంకుటిల్లు కుప్పకూలింది. ఆ కుటుం బ రాత్రినుంచి నిరాశ్రయం అధికారులు స్పందించాలని గ్రామస్తులు కోరారు. మూ డు రోజులుగా ఎడతెరిపిలేని వర్షానికి రోజువారీ కార్యకలాపాలకు తీవ్ర అంతరాయం ఏర్పడుతున్నది. కాగా పంటలకు మేలు జరుగుతుండడంతో రైతులు సంతోషం వ్యక్తం చేస్తున్నారు.



నంచర్లలో ఇల్లు కూలిన బాధితులకు సాయం అందజేస్తున్న ఎస్పీ జానకి

**ఎత్తిపోతలకు జలకళ**

ఉమ్మడి మహబూబ్‌నగర్‌లోని నెట్టెంపాడు, భీమా, కోయిల్‌సాగర్, కల్వకుర్తి ఎత్తిపోతల కింద ఏటా ఖరీఫ్‌లో 7లక్షల ఎకరాల ఆయకట్టుకు నీరందుతోంది. ముఖ్యంగా కల్వకుర్తి ఎత్తిపోతల, శ్రీశైలం ప్రాజెక్టు నీటి ప్రవాహం ఉన్నప్పుడు బ్యాక్‌వాటర్ నుంచే నీటిని ఎత్తిపోసి దాని కింద 3 లక్షల ఎకరాల ఆయకట్టుకు నీరందిస్తున్నారు. అలాగే జూరాల ప్రాజెక్టు కిందపడి ప్రధాన కాల్వ పరిధిలోని జోగులాంబ గద్వాల జిల్లా, ఎడమ ప్రధాన కాల్వల పరిధిలో మక్తల్ , వనపర్తి , నాగర్‌కర్నూల్ జిల్లాల పరిధిలో లక్ష ఎకరాల ఆయకట్టుకు నీరందిస్తున్నారు. వీటితో పాటు భీమా ఎత్తిపోతల ప్రాజెక్టు పరిధిలో 1.50 లక్షల ఎకరాలకు, నెట్టెంపాడు ఎత్తిపోతల కింద 1.42 లక్షల ఎకరాలకు సాగనీటిని అందిస్తున్నారు.

**దేవరకద్రలో మండలంలో..**

దేవరకద్ర, జూలై 20 : మండల కేంద్రంతో పాటు మండలంలోని వివిధ గ్రామాల్లో రెండు రోజులనుంచి ముసురు వర్షం కురుస్తుంది. దీంతో ఆయా గ్రామాల్లో చెరువు, కుంటలో వర్షపునీటితో జళకళ సంతరించుకున్నది. కాగా ముసురుతో పాత ఇండ్లు ఖాళీ చేయాలని అధికారులు ప్రజలకు అవగాహన కల్పిస్తున్నారుశుక్రవారం రాత్రి మండలంలో 22.8 మి.మీ. వర్షపాతం నమోదైనట్లు తాసీల్దార్ శ్రీనివాసులు తెలిపారు. భారీ వర్షాలు కురుస్తుండటంతో రోడ్లన్నీ చిత్తడిగా మారాయి.

**వర్షానికి కూలిన కల్వర్టు**

నవాబ్‌పేట, జూలై20: మండలంలోని మల్లారెడ్డిపల్లి గ్రామ శివారులో వర్షాలకు కల్వర్టు సగం వరకు కూలింది. పెద్దగుంత ఏర్పడి రాకపోకలకు ప్రమాదకరంగా మారింది. దీన్ని గమనించకుండా వాహనచోదకులు వెళ్తే ప్రమాదానికి గురయ్యే అవకాశం ఉన్నది. అధికారులు వెంటనే రోడ్డుకు మరమ్మతులు చేయించి, రాకపోకలకు ఇబ్బంది లేకుండా చూడాలని మల్లారెడ్డిపల్లి గ్రామస్తులు, వివిధ గ్రామాల ప్రయాణికులు కోరుతున్నారు.

**కూలిన ఇంటిని పరిశీలించిన ఎస్పీ**

మహ్మదాబాద్, జూలై 20: జోరు వర్షాలకు ప్రజలు అప్రమత్తంగా ఉండాలని మహబూబ్‌నగర్ ఎస్పీ జానకి తెలిపారు. మండలలోని నంచర్లలో వర్షానికి కూలిన ఓ ఇంటిని శనివారం పరిశీలించారు. బాధిత కుటుంబాన్ని పరామర్శించి, నిత్యావసర సరుకులతో పాటు రూ.పదివేలు ఆర్థికసాయం అందజేశారు. అనంతరం మాట్లాడుతూ వర్షాలకు మట్టి ఇండ్లలో ఉండకూడదని, ఇళ్లలో షార్ట్‌సర్క్యూట్ రాకుండా జాగ్రత్తలు తీసుకోవాలని, చెట్టు విరిగిపడే అవకాశం ఉన్నందున అప్రమత్తంగా ఉండాలని గ్రామస్తులకు సూచించారు. కార్యక్రమంలో సీఐ గాంధీనాయక్, ఎస్సై శేఖర్‌రెడ్డి, నారాయణ పోలీసులు సిబ్బంది ఉన్నారు.

**తాత్కాలిక సదుపాయం**

నంచర్లలో బ్యాగరి చెన్నమ్మకు చెందిన ఇల్లు, మహ్మదాబాద్‌లో మంగలి బచ్చన్న ఇల్లు వర్షానికి కూలిపోవండతో శనివారం మండల రెవెన్యూ అధికారులు ఆర్ఐ, డిప్యూటీ తాసీల్దార్ వెళ్లి పరిశీలించారు. ఇల్లు కూలిన వారికి, ప్రమాదకరంగా ఉన్న మట్టిఇండ్లు ఉన్నవారికి తాత్కాలికంగా గ్రామంలోని పాఠశాలలో ఉండేందుకు సదుపాయం కల్పించినట్లు తెలిపారు.

**వర్షాలకు కూలిన ఇల్లు**

జడ్చర్ల, జూలై 20: 14వ వార్డు సంజీవయ్యకాలనీలోని మంజులకు చెందిన ఇల్లు శనివారం వర్షాలకు కూలింది. ఈ విషయం తెలుసుకున్న మున్సిపల్ కమిషనర్ రాజయ్య ఇంటిని పరిశీలించారు.విషయాన్ని ఎమ్మెల్యే అనిరుధ్‌రెడ్డికి కాలనీవాసులు తెలుపగా, బాధితులకు రూ.10వేల ఆర్థికసాయాన్ని ప్రకటించారు. సంజీవయ్యకాలనీలో కూలిన ఇంటివారిని ఎర్రగుట్టదగ్గర ఉన్న డబుల్‌బెడ్‌రూం ఇండ్లలో వర్షాలు తగ్గేవరకు ఉండాలని కమిషనర్ సూచించారు.

**నారాయణపేట జిల్లాలో 27 మి.మి. వర్షపాతం**

నారాయణపేట, జూలై 20 : నారాయణపేట జిల్లాలో శుక్రవారం 27మిల్లీమీటర్ల సగటు వర్షపాతం నమోదైంది. జిల్లాలోనీ కోస్గి మండలంలో అత్యధికంగా 58.6మి.మీ, కృష్ణ మండలంలో 10.8మి.మీ. అత్యల్పంగా నమోదైంది.

**మత్స్యకారులకు హెచ్చరిక**

నారాయణపేట, జూలై 20: జిల్లాలో విస్తృతంగా వర్షాలు కురుస్తున్నందుకు వాగులు, చెరువులు, కుంటలు, జలాశయాలు, నదులలో నీటి ప్రవాహం ఉధృతంగా ఉన్నందున మత్స్యకారులు ఎవరూ చేపల వేటకు వెళ్లవద్దని జిల్లా మత్స్యశాఖ అధికారి ఒక ప్రకటనలో తెలిపారు.

**మరో మూడ్రోజులు వర్షాలు**

మహబూబ్‌నగర్, జూలై 20 : భారీ వర్షాల నేపథ్యం లో జిల్లా ప్రజలు అప్రమత్తంగా ఉండాలని, అనవసరం గా బయటికి రావద్దని ఎస్పీ డి.జానకి సూచించారు. జిల్లాలోని వివిధ బ్రిడ్జీలు, వాగుల వద్ద పోలీసు బందోబస్తు ఏ ర్పాటు చేశామన్నారు. కొన్ని గ్రామాల్లో ప్రజలు బయటికు రావద్దని చాటింపు వేయించామన్నారు. ఎవరైనా ప్ర మాదంలో చిక్కుకుంటే వెంటనే డయల్ 100 కాని, జిల్లా పోలీసుకంట్రోల్ రూం నెంబర్ 87126 59360కు లేదా దగ్గర్లోని పోలీసు స్టేషన్‌ను సంప్రదించాలని అన్నారు.



దేవరకద్ర: పల్లెలపాయ్య కుంటలో చేరిన వర్షపునీరు



మహబూబ్‌నగర్‌లో కూలిపోయిన ఇళ్లు

## రైతులను ముంచిన కాంగ్రెస్

- **మహబూబ్‌నగర్ ఎంపీ డీకే అరుణ**

నారాయణపేట, జూలై 20: రుణమాఫీ పేరుతో కాంగెస్ ప్రభుత్వం రైతులను నిండా ముంచిందని మహబూబ్‌నగర్ ఎంపీ డీకే అరుణ విమర్శించారు. నారాయణపేటలోని లక్ష్మి బంక్వెట్‌హాల్‌లో శనివారం జరిగిన బీజేపీ జిల్లా కార్యవర్గ సమావేశానికి ముఖ్య అతిథిగా హాజరైన ఆమె మాట్లాడుతూ ప్రభుత్వానికి దమ్ముంటే షరతులు లేకుండా అన్ కండీషనల్‌గా ఏక కాలంలో రూ.2లక్షల రుణమాఫీ చే యాలన్నారు. రైతు భరోసా పేరుతో గప్పాలుకొట్టి రైతుల ను మోసం చేశారని దుయ్యబట్టారు. మహిళలకు రూ.250 0, యువతులకు స్కూటీలు ఇవ్వ లేదని, ఫ్రీ బస్ స్కీమ్ ఫె యిల్ అయ్యిందన్నారు.

## ఘనంగా గురుపౌర్ణమి

జడ్చర్ల, జూలై 20: జడ్చర్ల మున్సిపాలిటీలోని సరస్వతీ శిశుమందిర్ ఉన్నత పాఠశాలలో శనివారం గురుపౌర్ణమి( వ్యాసపౌర్ణమి) కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా వక్త రవిశంకర్ మాట్లాడుతూ యోగా గురూజీ వేదవ్యాస జీవిత చరిత్రను విద్యార్థులకు వివరించారు. సరస్వతీ శిశుమందిర్ పాఠశాలలు నైతిక విలువలతో కూడిన విద్యను అందిస్తూ సంస్కృతీ సంప్రదాయాలు, దేశభక్తిని, దైవభక్తిని నేర్పుతున్నాయని చెప్పారు. కార్యక్రమంలో సంజీవగురూజీ, నర్సిములు, పద్మ, కృష్ణయ్య, ప్రధాన ఆచార్యులు వెంకటయ్య, రాధాకృష్ణ తదితరులు ఉన్నారు.

## పీయూ విద్యార్థులకు బహుమతులు

పాలమూరు, జూలై 20: వాణిజ్యశాస్త్ర విభాగం, ఉస్మానియా విశ్వవిద్యాలయం హైదరాబాద్‌లో శనివారం నిర్వహించిన తెలంగాణ పీజీ కామర్స్ స్టూడెంట్ మీట్ వాణిజ్య 2024 వేడుకల్లో పాలమూరు విశ్వవిద్యాలయం ఎంకాం 1వ సెమిస్టర్ విద్యార్థి రోహిత్ వాస్యరచన పోటీలో ప్రథమ బహుమతి, నౌషిన్ పాటల పోటీలో రెండో బహుమతి సాధించారు. ఈ సందర్భంగా పీయూ ప్రొఫెసర్లు అభినందించారు. కాగా పీయూలో వృక్షశాస్త్రం విభాగం ఆధ్వర్యంలో 23న ఔషధ మొక్కలపై జాతీయ వర్క్‌షాప్ నిర్వహించనున్నట్లు రిజిస్ట్రార్ తెలిపారు.

## మత్స్యకారులకు ప్రభుత్వం అండ

ధన్వాడ, జూలై 20: రాష్ట్ర ప్రభుత్వం మత్స్యకారులకు అండగా ఉంటుందని మత్స్యకారుల సంక్షేమానికి కృషి చేస్తుందని రాష్ట్ర మత్స్యకార కార్పొరేషన్ చైర్మన్ సాయికుమార్ అన్నారు. శనివారం మండల కేంద్రంలో సన్మాన కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ, మత్స్యకారులకు వందశాతం సబ్సిడీతో చేపల పంపిణీ, విక్రయానికి మార్కెట్లు, వాహనాలను అందించి, బీమా సౌకర్యం కల్పించిందన్నారు. కార్యక్రమంలో సంఘం ఉపాధ్యక్షుడు నర్సిములునాయుడు కాంత్‌కుమార్ ఉన్నారు.

## ఆటపాటలతో చిన్నారులకు విద్య

జడ్చర్ల, జూలై 20: అంగన్‌వాడీ కేంద్రాల్లో చిన్నారులకు ఆటపాటలతో విద్యను నేర్పిస్తారని సూపర్‌వైజర్ అరుణజ్యోతి తెలిపారు. శనివారం దేవునిగుట్టతండా కోడ్గల్, గైర్హాన్‌తండాల్లో నిర్వహించారు. మాజీ సర్పంచ్ రాములునాయక్, రోజారాణి తదితరులు పాల్గొన్నారు.

## వెల్కిచర్లలో రైతులను కలిసిన ఎమ్మెల్యే



రైతులతో మాట్లాడుతున్న ఎమ్మెల్యే మధుసూదన్‌రెడ్డి

భూత్పూర్, జూలై 20 : మండలంలోని వెల్కిచర్లలో నాలుగైదు రోజులుగా వరుసగా పశువులపై చిరుతదాడిలో నష్టపోయిన రైతులను ఎమ్మెల్యే మధుసూదన్‌రెడ్డి కలిశారు. శనివారం నష్టపోయిన పాడి రైతులు జిల్లెల తిరుపతిరెడ్డి, బాలయ్య, మల్లారెడ్డిలను కలిసి ఎమ్మెల్యే వివరాలను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా అటవీశాఖ అధికారులతో మాట్లాడారు. అడవి జంతువుల భయం నుంచి ప్రజలను కాపాడాలని ఆయన సూచించారు. అనంతరం వెల్కిచర్ల, మద్దిగట్ల గ్రామాలకు కాలువ ద్వారా కేఎల్ఐ నుంచి వస్తున్న నీటిని పరిశీలించారు. బీఆర్ఎస్ హయాంలో కాల్వలకు పొలం కోల్పోయిన రైతులకు ప్రభుత్వం ఎలాంటి నష్టపరిహారం ఇవ్వలేదని ఆ రైతులు కాల్వలను పూడ్చేందుకు యత్నిస్తున్నట్లు ఎమ్మెల్యే దృష్టికి తీసుకువెళ్లారు. ఇందుకు ఎమ్మెల్యే స్పందిస్తూ కాల్వలను పూడిస్తే నాలుగు గ్రామాల ప్రజలు సాగునీటికి ఇబ్బంది కలుగుతుంది. సీఎం దృష్టికి తీసుకువెళ్లి నష్ట పరిహారం ఇప్పిస్తానని హామీ ఇచ్చారు. కార్యక్రమంలో మాజీ ఎంపీపీ శేఖర్‌రెడ్డి, కా లక్ష్మీకాంత్‌రెడ్డి, వెంకటేశ్ తదితరులు పాల్గొన్నారు.

## రుణమాఫీ కాకుంటే ఫిర్యాదు చేయండి

- **జిల్లా వ్యవసాయాధికారి వెంకటేశ్**

మూసాపేట(అడ్డాకుల), జూలై 20 : ప్రభుత్వం రూ.లక్షలోపు ఉన్న రుణమాఫీ చేసినట్లు, కానీ రైతులు ఉం టే వారు మండలస్థాయిలో వ్యవసాయాధికారులకు ఫి ర్యాదు చేస్తే పరిశీలిస్తామని జిల్లా వ్యవసాయాధికారి తెలిపారు. అడ్డాకుల ఎస్‌బీఐ బ్యాంకును శనివారం ఆయన సందర్శించారు. అదేవిధంగా రైతులతో మాట్లాడారు. అనంతరం ఏవో శ్రీనివాసులు, ఏఈవోలతో సమీక్ష నిర్వహించారు.



మూసాపేటలో అధికారులతో మాట్లాడుతున్న జిల్లా అధికారి

**బాలానగర్..**

బాలానగర్, జూలై 20 : రైతుబీమా కోసం అర్హులైన వారు దరఖాస్తు చేసుకోవాలని వ్యవసాయశాఖ అధికారి ప్రశాంత్‌రెడ్డి కోరారు. పాసుపుస్తకాలున్న రైతులు ఆగస్టు 5వ తేదీలోపు దరఖాస్తు చేసుకోవాలని తెలిపారు.

## బంగారం రుణాలు మాఫీ చేయాలి

మరికల్, జూలై 20: ప్రభుత్వం రూ.2లక్షలలోపు రుణా ల్లో రైతులు బంగారం తాకట్టు పెట్టి తీసుకున్న అప్పును కూడా మాఫీ చేయాలని బీఆర్ఎస్ నాయకులు లక్ష్మారెడ్డి, నాగిరెడ్డి, భగవంత్‌రెడ్డి డిమాండ్ చేశారు. శనివారం విలేకరులతో మాట్లాడారు. అన్నిరకాల రుణాలు మాఫీ చేస్తేనే రైతులకు న్యాయం జరుగుతుందన్నారు.

**రైతుబీమాకు దరఖాస్తు చేసుకోవాలి**

నవాబ్‌పేట, జూలై 20: మండలంలో నూతనంగా భూములు కొనుగోలు చేసి పట్టాలు పొందిన రైతులు రైతు బీమా కోసం దరఖాస్తు చేసుకోవాలని వ్యవసాయ అధికారి కృష్ణకిశోర్ తెలిపారు.

## శిలాఫలకం ధ్వంసం చేసిన వారిని శిక్షించాలి



పారేవులలో శిలాఫలకాన్ని ధ్వంసం చేసిన దుండగులు

మక్తల్, జూలై 20: అభివృద్ధి కార్యక్రమాల కోసం ఏర్పాటు చేసిన శంకుస్థాపన శిలాఫలకాన్ని ధ్వంసం చేసిన దుండగులను కఠినంగా శిక్షించాలని ముసలయ్యపల్లి మాజీ ఎంపీటీసీ ఆసిరెడ్డి అన్నారు. శనివారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ కేసీఆర్ ప్రభుత్వంలో మక్తల్ మండలం పారేవులలో రూ.20లక్షలతో గ్రామపంచాయతీ నిర్మాణం కోసం గత ఏడాది జూన్ 18న అప్పటి శాసనసభ్యులు చిట్టెం రామ్మోహన్ రెడ్డి శంకుస్థాపన చేశారని తెలిపారు. ఇలాంటి చర్యలు సమంజసం కాదన్నారు. ఈ విషయమై మక్తల్ ఎస్సై భాగ్యలక్ష్మి రెడ్డికి ఫిర్యాదు చేసినా ఎలాంటి చర్యలు తీసుకోవడం లేదన్నారు.

## డయల్ యువర్ డీఎంకు వినతులు

నారాయణపేటరూరల్, జూలై 20: పేట డిపోలో శనివారం ఉదయం 11 గంటలకు నిర్వహించిన డయల్‌యువర్ డీఎంకు పలువురు ప్రయాణికులు సమస్యలను విన్నవించారు. పేట నుంచి ఉట్కూర్,పులిమామిడి మీదుగా హైదరాబాద్‌కు ఎక్స్‌ప్రెస్ నడపాలని, భూనేడు కోస్గి బస్సు, విట్లాపూర్ గత్ప నైట్‌అవుట్ బస్సును నడపాలని విన్నవించారు. అలాగే కోస్గి నుంచి మహబూబ్‌నగర్‌కు ఎక్స్‌ప్రెస్‌లు నడపాలని, రాత్రి 8గంటలకు బస్సు వేయాలని కోరారు. కోస్గి బస్టాండ్ నుంచి మహబూబ్‌నగర్, తాండూర్‌కు వెళ్లే బస్సులు సమయపాలన పాటించేలా చూడాలని కోరారు.

## విద్యార్థులకు మెరుగైన విద్య అందించాలి



విద్యార్థిని చదివిసున్న జిల్లా విద్యాశాఖాధికారి

దేవరకద్ర, జూలై 20 : ప్రభుత్వ పాఠశాలల్లో విద్యనభ్యసించే విద్యార్థులకు మెరుగైన విద్యనందించాలని జిల్లా విద్యాశాఖాధికారి జయశ్రీ సూచించారు. శనివారం మండల కేంద్రంలోని ఉర్దూమీడియం పాఠశాలతో పాటు మండల పరిధిలోని చౌదర్‌పల్లి, నాగారం గ్రామాల్లోని ప్రభుత్వ పాఠశాలలను ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆయా పాఠశాల తరగతి గదుల్లోకి వెళ్లి విద్యార్థులకు పలు ప్రశ్నలు వేసి సమాధానాలు రాబట్టారు. ప్రతిరోజూ విద్యార్థులకు మెనూ ప్రకారం విద్యార్థులకు భోజనం అందించాలన్నారు. ఉపాధ్యాయులు నిర్ణీత సమయంలో సిలబస్ పూర్తి చేసే విధంగా ప్రణాళికలు రూపొందించుకోవాలన్నారు.

## భక్తిశ్రద్ధలతో అక్షర లక్ష గాయత్రీ యజ్ఞం



అక్షర లక్ష గాయత్రీ యజ్ఞం నిర్వహిస్తున్న వేదపండితులు

పాలమూరు, జూలై 20: జిల్లా కేంద్రంలో కాటన్‌మిల్ లక్ష్మీవెంకటేశ్వరస్వామి ఆలయంలో శనివారం లోక కల్యాణార్థం సిద్దంభట్ల వాసంతి, చంద్రశేఖర్ జ్యోషి భక్తిశ్రద్ధలతో వేద మంత్రాలనడుమ అక్షరలక్ష గాయత్రీయజ్ఞం నిర్వహించారు. కార్యక్రమంలో శ్రీకాంతశర్మ, బుచ్చయ్యశాస్త్రి ఉన్నారు.

## కార్యకర్తకు ఆర్థికసాయం

మూసాపేట (అడ్డాకుల), జూలై 20 : అనారోగ్యానికి గురైన బీఆర్ఎస్ కార్యకర్తకు మాజీజెడ్పీటీసీ రాజశేఖర్‌రెడ్డి ఆర్థికసాయం అందజేశారు. బలీదుపల్లికి చెందిన రామచంద్రయ్య శనివారం బాధితుడి ఇంటికెళ్లి పరామర్శించి ఆర్థిక సాయం అందజేశారు. ఆయనవెంట బీఆర్ఎస్ పెద్దమండడి మండలపార్టీ అధ్యక్షుడు వేణు, మాజీ ఎంపీటీసీలు చంద్రయ్య, గణేశ్, ఖాజాగోరి, పాల్గొన్నారు.

## జామెట్రి బాక్స్‌ల పంపిణీ

పాలమూరు, జూలై 20: మహబూబ్‌నగర్ మున్సిపాలిటీ నాలుగోవార్డు ఎదిర జెడ్పీహెచ్ఎస్‌లో విద్యార్థులకు భారత్ వికాస్ పరిషత్ పాలమూరు శాఖ ఆధ్వర్యంలో శనివారం కోశాధికారి వెంకటేశ్వర్‌గుప్తా జామెట్రి బాక్స్‌లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా రాష్ట్ర సలహాదారు పాండురంగం, హెచ్ఎం, ఉపాధ్యాయులు కృతజ్ఞతలు తెలిపారు.

## విద్యతోనే బంగారు భవిష్యత్

ఊట్కూర్, జూలై20: తల్లిదండ్రులు తమ పిల్లలను క్రమం తప్పకుండా బడికి పంపాలని, విద్యతోనే వారికి బంగారు భవిష్యత్ ఉంటుందని మండల ప్రత్యేక అధికారి జీవరత్నం అన్నారు. శనివారం జెడ్పీ బాలుర ఉన్నత పాఠశాలలో నిర్వహించిన టీచర్స్, పేరెంట్స్ సమావేశానికి హాజరై సూచనలు చేశారు. కార్యక్రమంలో ఎంపీడీవో ధనుంజయగౌడ్, ఎంపీవో రాజు, కార్యదర్శి శ్రీనివాసరావు పాల్గొన్నారు.

## ఇరువర్గాలపై కేసు నమోదు

ఊట్కూర్, జూలై20: మొహర్రం వేడుకల్లో పరస్పర దాడులకు పాల్పడిన ఘటనకు సంబంధించి ఇరువర్గాలకు చెందిన ఏడుగురిపై శనివారం కేసు నమోదు చేశామని ఇన్‌చార్జి ఎస్సై నవీద్ తెలిపారు. మండలంలోని పులిమామిడిలో ఈనెల 17న మొహర్రం సందర్భంగా అలాయి ఆడుతున్న క్రమంలో రామలింగప్ప, నాగరాజుకు గొడవ జరిగింది. మాటామాటా పెరిగి ఉద్రిక్తతకు దారి తీసింది. ఈ క్రమంలో ఇరువర్గాల వారు కర్రలతో దాడికి పాల్పడి, ఫిర్యాదు చేసుకోవడంతో రామలింగప్ప, నాగరాజు, అంజప్ప, లోకేశ్, రమేశ్, అనిల్, రాజుపై కేసు నమోదు చేశామన్నారు.

## హామీలు అమలు చేయాలి

హన్వాడ, జూలై 20: కాంగ్రెస్ ప్రభుత్వం ముదిరాజ్‌లకు ఇచ్చిన అభయహస్తం హామీని సీఎం రేవంత్‌రెడ్డి వెంటనే అమలుచేయాలని తెలంగాణ ముదిరాజ్ మహాసభ నాయకులు డిమాండ్ చేశారు. ఈ మేరకు శనివారం తాసీల్దార్‌కు వినతిపత్రం అందజేశారు. కార్యక్రమంలో రాష్ట్ర ఉపాధ్యక్షుడు పెద్ద విజయ్‌కుమార్, జిల్లా అధ్యక్షుడు రామకృష్ణ, మాజీ ఎంపీపీ బాలరాజ్, సింగిల్ విండో చైర్మన్ వెంకటయ్య, మాజీ సర్పంచులు, నాయకులు ఉన్నారు.

## మసీదులో కొలువు తీరిన మౌలాలీ పీరు

దేవరకద్ర రూరల్(కౌకుంట్ల): జూలై 20 : కౌకుంట్ల మండల కేంద్రంలో యానగొంది మౌలాలి కొడి పీర్ల ఉత్సవాలు శుక్రవారం ప్రారంభమయ్యాయి. ప్రతిఏడాది మొహర్రం పండుగ తరువాత కొడి పీర్ల ఉత్సవాలు నిర్వహించడం ఆనవాయితీగా వస్తుంది.

## విద్యార్థులకు విద్యాసామగ్రి పంపిణీ

హన్వాడ, జూలై 20: సల్లోనిపల్లిలోని ప్రాథమిక పాఠశాల విద్యార్థులకు శనివారం శ్రీధర శివరామ దీక్షితుల ఆనందసేవా ఆశ్రమం ఆధ్వర్యంలో నోట్‌పుస్తకాలు, పలకలు, పెన్నులు అందజేశారు. కార్యక్రమంలో మాజీ ఎంపీపీ బాల్‌రాజ్ తాసీల్దార్ కిష్టానాయక్, ఎంపీడీవో యశోదమ్మ, ఎంఈవో రాజునాయ్, మాజీ సర్పంచ్ లక్ష్మీనారాయణ పాల్గొన్నారు.

## సమస్యలను ఆత్మవిశ్వాసంతో అధిగమించాలి

మహ్మదాబాద్, జూలై 20: విద్యార్థులకు చదువులో ఎదురయ్యే సమస్యలను ఆత్మ విశ్వాసంతో అధిగమించాలని ఇంపాక్ట్ ఫౌండేషన్ శిక్షకుడు డాక్టర్ శేఖర్, డాక్టర్ కిరణ్ అన్నారు. శనివారం మండల కేంద్రంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాల విద్యార్థులకు ప్రేరణ తరగతులు నిర్వహించారు. కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ రవీందర్ పాల్గొన్నారు.

## తల్లిదండ్రుల భాగస్వామ్యం అవసరం

జడ్చర్ల, జూలై 20: విద్యార్థి సంపూర్ణాభివృద్ధికి ఉపాధ్యాయులతో పాటు తల్లిదండ్రుల భాగస్వామ్యం చాలా అవసరమని ఎంఈవో మంజులాదేవి అన్నారు. శనివారం నసరుల్లాబాద్, కోడ్గల్, పెద్దాదిరాల, బాదేపల్లి , గంగాపూర్‌లో విద్యార్థుల తల్లిదండ్రులు, సమావేశం నిర్వహించారు.

## డాక్టర్‌కు సన్మానం

దామరగిద్ద, జూలై 20: మండల కేంద్రానికి చెందిన డాక్టర్ పూర్ణచందర్‌యాదవ్‌ను స్థానిక నాయకుడు మసాలా బాల్‌రెడ్డి శాలువాతో మండల కేంద్రంలో సన్మానించారు. కోస్గి లయన్స్‌క్లబ్ అధ్యక్షుడిగా డాక్టర్ ఎన్నికైనందుకు చాలా సంతోషంగా ఉందన్నారు. కార్యక్రమంలో డాక్టర్ నరేశ్, మీసేవ వెంకట్‌రెడ్డి, పిడుగు శ్రీను, రంజిత్ పాల్గొన్నారు.